NEWS LETTER

FEBRUARY, 2026

# THE INSPIRATION

## GOVERNMENT DEGREE COLLEGE

MYDUKUR 516172, YSR KADAPA DT , AP

(Affiliated to Yogi Vemana University, YSR Dt)

Website :www.gdcmydukur.co.in Email ID : mydukur.jkc@gmail.com

## VISION OF THE COLLEGE

"Wholistic development of the student through value-based education which could be manifested in his/her integrity, enhanced employability skills and being sensible to the mankind and environment."




**"Every day you learn, you move one step closer to the future you dream of. Stay curious, stay disciplined, and never stop believing in yourself."**

# Principal Message



This monthly college magazine ‘The Inspiration’ of Government Degree College, Mydukur covers all the curricular and extracurricular activities undertaken by the college during the month of February, 2026. I am very happy to be associated with the college magazine and making it informative both for the college students and staff. We are trying very hard to carry out more Academic and Non – Academic activities in coming months with proper planning to enrich students’ knowledge and their exposure to the community related activities.

**Dr P Naryana Reddy**
**M Sc, M Ed, M Phil, Ph D**

# OBSERVATION OF DAYS

## World Cancer Day




On 4th Feb 2026, the Dept of Zoology conducted World Cancer Day to raise awareness about cancer prevention, early detection, and treatment. The program emphasized healthy lifestyle practices and the importance of regular medical check-ups.

## International Mothertongue Day







The Department of Telugu conducted International Mother Tongue Day to promote the importance of native languages, cultural heritage, and linguistic diversity, encouraging students to preserve and respect their mother tongue.

# DBT Workshop













On 12th February 2026, the Department of Zoology organized a one-day workshop at GCMA, Kadapa, in which students actively participated. The workshop provided practical exposure and enhanced their knowledge in relevant areas of zoology.

# Validictory & Certificate Distrubution

The valedictory and certificate distribution ceremony for the Certificate Course on Prompt Engineering and Machine Learning, conducted by PM USHA in collaboration with Excler, Bangalore, was held successfully, recognizing participants for their active involvement and successful completion of the course.














# MAHA SIVARATRI  SERVICE BY NSS

**G D C, Mydukur NSS volunteers rendered dedicated service during Maha Shivaratri celebrations on 15th February, 2026 at Alladupalle Veerabhadra Swamy temple. They assisted police in crowd management, ensured orderly darshan, supported elderly people and women, distributed buttermilk, managed traffic, and contributed to annadanam under Dr. P.V. Krishna Reddy's guidance.. Principal Dr P Naryana reddy appreciated the dedicated service**








# Bedget Quest






ON 17TH FEBRUARY 2026, AMMA SEVA SAMITHI, UNDER THE LEADERSHIP OF FOUNDER SIVA SANKAR, ORGANIZED A BUDGET QUEST AWARENESS PROGRAM TO EDUCATE STUDENTS ON FINANCIAL LITERACY AND GOVERNMENT BUDGETING CONCEPTS. THE SESSION ALSO HIGHLIGHTED THE EFFECTIVE USE OF THE MY BHARAT PORTAL, ENCOURAGING STUDENTS TO EXPLORE OPPORTUNITIES, TRACK ACTIVITIES, AND ACTIVELY ENGAGE IN NATION-BUILDING INITIATIVES

# Deworming Day





ON 17TH FEBRUARY 2026, NSS ORGANISED A DEWORMING DAY AWARENESS PROGRAMME TO HIGHLIGHT THE IMPORTANCE OF HYGIENE AND PREVENTION OF PARASITIC INFECTIONS. AS PART OF THE INITIATIVE, ALBENDAZOLE 650 MG TABLETS WERE DISTRIBUTED TO STUDENTS AND FACULTY TO PROMOTE BETTER HEALTH AND WELL-BEING.

# Plantation

Plantation improves air quality, reduces climate change, conserves soil and water, supports biodiversity, enhances ecosystem balance, and promotes a healthy environment, ensuring sustainable development and better living conditions for present and future generations.




On 13th February 2026, BA students along with faculty actively participated in a plantation programme at the botanical garden, promoting environmental awareness and the importance of greenery conservation.





On 18th February 2026, the faculty and students of the Department of Commerce actively participated in a plantation programme at the Botanical Garden, promoting environmental responsibility and sustainable practices.

## Swacha Andhra Swarnandra

## Zero-Gap Sanitization

### 21ST FEBRUARY, 2026







**On 21st February 2026, a sanitation drive was conducted under Swarnandhra–Swachh Andhra (Gero Gap) initiative, focusing on cleanliness and hygiene. Students actively participated in cleaning activities, spreading awareness on maintaining a clean and healthy environment.**

# Admission Campaign





**On 21st February 2026, an admission campaign was conducted at KGBV, Chapadu by Principal Dr. P. Narayana Reddy along with the teaching staff, creating awareness among students about higher education opportunities and encouraging admissions.**

# Vaktha 2026





Chandrika, Yamini Reshma are received district Level Prizes and Chandrka selectted to participated at State Level Organised by NSS YVU  and JVV AP



**జాతీయ సమైక్యత శిబిరానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్**

**ప్రజాశక్తి - చాపాడు**

మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అరకట వేముల బాలు ఈనెల 24 నుంచి మార్చి 2 వరకు కర్ణాటక రాష్ట్రంలోని బెలగావి నగరంలో నిర్వహించనున్న జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొంటున్నారని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ద్వారా ఎంపికై రాష్ట్రం తరఫున జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. జాతీయ సమైక్యత శిబిరాలు దేశంలోని వివిధ రాష్ట్రాల యువతను ఒకే వేదికపైకి తీసుకొచ్చి భిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఈ శిబిరాల ద్వారా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లలో నాయకత్వ లక్షణాలు, సమన్వయ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, జాతీయ చైతన్యం పెంపొందుతాయన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు ఎన్నికైన వాలంటీర్‌ను అభినందించారు.

అరకటవేముల బాలు




A. Balu, 1st B Com CA student of GDC Myduur is particpated National Integration Camp at Belagavi from 24-02-2026 to 2nd March, 2026

# Botany Field Trip










on 23rd Feb, 2026 A field visit to the Department of Botany at Yogi Vemana University was conducted, where students visited the lichen herbarium, Agri-Science Park laboratory, and botanical garden. They interacted with Prof. A. Madhusudhan Reddy and Dr. S. Rajagopal Reddy, gaining valuable knowledge on plant diversity, lichens, and overall biodiversity, including insights into associated fauna.

# Zoology Field Visit











on 23rd Feb, 2026 A field visit to the Department of Zoology at Yogi Vemana University was conducted, during which students visited the Butterfly Museum and Agri-Science Park laboratory to learn about advanced instruments. They interacted with Prof. Ramana and Prof. N. V. Rami Reddy, gaining valuable knowledge on biodiversity, including various plant and animal species observed in the botanical garden.

# Physics Field Visit

On 23rd February 2026, the Department of Physics organized a visit to the Super Computer Lab and Central Research Lab, where students interacted with research scholars. They also had insightful interactions with Prof. K. Krishna Reddy, Prof. Venkata Subbaiah, and Prof. Nazeer Hussain. The visit concluded with tours of the Art Museum and Botanical Garden, enhancing both scientific and cultural exposure.








# Chemistry Field Visit







On 23rd February 2026, students visited the Organic Laboratory and Central Research Laboratory, where they interacted with research scholars and Dr. Vasu Govardhan Reddy, gaining insights into advanced research activities. Later, they visited the Art Museum and Botanical Garden, enriching their academic and cultural understanding.














Students of GDC Mydukur actively participated in various National Science Day competitions held at GCMA, Kadapa, including essay writing, elocution, and poster painting. The students were guided and encouraged by Dr. C. Narasimha Rao, who supported them throughout the events.

# National Science Day

on 28th February, 2026 National Science Day was conducted by all Science Departments, with Principal Dr. P. Narayana Reddy gracing the occasion and delivering an address highlighting the importance of scientific temper. This was followed by faculty speeches and a quiz competition to engage students and promote scientific awareness.








M. Leelavathi, a B.Sc. II Semester Zoology student, received a cash prize of ₹2000 at GCMA, Kadapa, in recognition of her achievement.

# NEWS PAPER CLIPPINGS

సాక్షి

**అవగాహనతోనే క్యాన్సర్‌ను ఎదుర్కోవాలి**

మైదుకూరు: సరైన అవగాహనతో క్యాన్సర్‌ను ఎదుర్కోవాలని ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ నరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన క్యాన్సర్ రావడానికి కారణాలు, లక్షణాలు, నివారణ మార్గాలు, ఆధునిక చికిత్స విధానాలను విపులంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం, దుర అలవాట్లకు దూరంగా ఉండటం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని చాలా వరకు తగ్గించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకుడు రామేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

05/02/2026 | Proddatur | Page : 9
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

## అవగాహనతోనే క్యాన్సర్ నివారణ



ప్రొద్దుటూరులో ర్యాలీ చేస్తున్న డీడీఎంహెచ్‌వో గీత, అధికారులు

ప్రొద్దుటూరు విద్య, వైద్యం, గ్రామీణ, మైదుకూరు, న్యూస్‌టుడే: అపోహలొద్దని అప్రమత్తతతోనే క్యాన్సర్‌ను నివారించవచ్చని వైద్యులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ప్రొద్దుటూరు శ్రీరాములుపేటలో స్వరపేటిక క్యాన్సర్‌ను జయించి ఆరోగ్యంగా జీవిస్తున్న గురప్పను ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యుడు డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నేత ఒంటేరు శ్రీనివాసులురెడ్డి సన్మానించారు. కామనూరు పీహెచ్‌సీ వైద్యుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణపై ర్యాలీ చేపట్టారు. ప్రొద్దుటూరు లేపాక్షి డిగ్రీ కళాశాలలో డిప్యూటీ డీఎంహెచ్‌వో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ పి.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు.

Date : 05/02/2026 EditionName : ANDHRA PRADESH( YSR KADAPA ) PageNo :

సాక్షి

## ఏఐపై అవగాహన పెంచుకోవాలి



సర్టిఫికెట్లను అందుకున్న విద్యార్థినులతో ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి తదితరులు

మైదుకూరు : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని బెంగళూరుకు చెందిన ఎక్సలర్ ప్రైవేట్ లిమిటెడ్ ఏఐ నిపుణుడు సుభాష్ చంద్రబోస్, మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి తెలిపారు. కళాశాలలో పీఎం ఉష ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థినులకు నిర్వహించిన 'జెన్ ఏఐ టూల్స్, ప్రాంప్ట్ ఇంజనీరింగ్' కోర్సు ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్, ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి మాట్లాడుతూ వేగంగా మారుతున్న డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ ఏఐపై అవగాహన పెంపొందించుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు. అనంతరం కోర్సులో పాల్గొన్న విద్యార్థినులకు, అధ్యాపకులకు సర్టిఫికెట్లను అందజేశారు. లక్ష్మణ్, డాక్టర్ నవనీశ్వర్ రెడ్డి, డాక్టర్ రామేశ్వరరెడ్డి, డాక్టర్ పీవీ కృష్ణారెడ్డి, డాక్టర్ సుధీర్‌రెడ్డి, సుభాన్‌సాహెబ్, పి.చిన్నరాయుడు పాల్గొన్నారు.

14/02/2026 | Proddatur | Page : 3
Source : https://epaper.sakshi.com/

## ఎఐపై అవగాహన అవసరం

**ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు) :** మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిఎం ఉష ప్రోగ్రాం భాగంగా మహిళా విద్యార్థుల కోసం నిర్వహించిన జెన్ ఎఐ టూల్స్, ప్రాంప్ట్ ఇంజినీరింగ్ కోర్సు ముగింపు సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. నారాయణరెడ్డి మాట్లాడుతూ జనరేటివ్ ఏఐ, ప్రాంప్ట్ ఇంజినీరింగ్ కోర్సుల ప్రాముఖ్యత గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. వేగంగా మారుతున్న డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరు ఎఐపై అవగాహన పెంపొందించుకోవడం అత్యవసరమన్నారు. ముఖ్యంగా మహిళా విద్యార్థులకు ఈ కోర్సును అందించడం శుభపరిణామమని అభినందించారు. అనంతరం ట్రైనింగ్ పొందిన విద్యార్థులు, అధ్యాపకులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏఐ నిపుణులు సుభాష్ చంద్రబోస్, కో-ఆర్డినేటర్ డాక్టర్ . నవనీశ్వర్ రెడ్డి, పి. రామేశ్వర్ రెడ్డి , పి.వి. కృష్ణారెడ్డి, సుధీర్‌రెడ్డి, సాహెబ్, పి. చిన్న రాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

వార్త

14 Feb 2026 - Page 4

## అన్ని రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా విస్తరిస్తుంది

**మైదుకూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు పీఎం ఉష ప్రోగ్రాంలో భాగంగా మహిళా విద్యార్థుల కోసం నిర్వహించిన జెన్ ఏఐ టూల్స్ ప్రాంప్ట్ ఇంజనీరింగ్ కోర్సు ముగింపు సమావేశం ఘనంగా నిర్వహించారు. బెంగళూరుకు చెందిన ఎక్సెల్ ప్రైవేట్ లిమిటెడ్ నిపుణుడు సుభాష్ చంద్రబోస్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం విజయవంతంగా సాగింది. కార్యక్రమంలో నారాయణ రెడ్డి మాట్లాడుతూ,జెనరేటివ్ ఏఐ మరియు ప్రాంప్ట్ ఇంజనీరింగ్ కోర్సుల ప్రాముఖ్యతను తెలుపుతూ వేగంగా మారుతున్న డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరు ఏఐపై అవగాహన పెంపొందించుకోవడం అత్యవసరమన్నారు. ముఖ్యంగా మహిళా విద్యార్థులకు ఈ కోర్సును అందించడం శుభపరిణామమని అభినందించారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన కాలేజీ కమిషనరేట్ వారికి మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేంపల్లి ప్రిన్సిపల్ ఎస్. నాగేంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు. కోర్సును సమగ్రంగా రూపొందించి, సరళంగా బోధించిన సుభాష్ చంద్రబోస్,లక్ష్మణ్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులు కోర్సులో నేర్చుకున్న జెన్ ఏఐ టూల్స్ మరియు ప్రాంప్ట్ ఇంజనీరింగ్ నైపుణ్యాలను రోజువారీ జీవితంలో, భవిష్యత్ ఉపాధి రంగాల్లో వినియోగించుకోవాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్ని రంగాలలో వేగంగా విస్తరిస్తోందని, దానిని నేర్చుకుని సమర్థంగా వినియోగించే వారికే ఉన్నత అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ అరుదైన కార్యక్రమాన్ని నిర్వహించిన కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారికి అభినందనలు తెలియజేశారు. తదనంతరం ఈ ప్రోగ్రాంలో పాల్గొన్న మహిళా విద్యార్థినులకు మరియు అధ్యాపకులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. సర్టిఫికెట్ అందుకున్న అధ్యాపకులలో డాక్టర్ పి. వి. కృష్ణారెడ్డి, డాక్టర్ సుధీర్ రెడ్డి, సుభాన్ సాహెబ్ మరియు పి. చిన్న రాయుడు ఉన్నారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారతకు, ఆధునిక సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధికి ఒక ప్రేరణాత్మక మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్, కోఆర్డినేటర్ డాక్టర్ నవనీశ్వర్ రెడ్డి,ప్రిన్సిపల్ వేంపల్లి ప్రిన్సిపల్ ఎస్. నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.





ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపల్ నారాయణరెడ్డి

## విద్యార్థినులకు ధ్రువపత్రాల అందజేత

**మైదుకూరు, న్యూస్‌టుడే :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీఎం ఉష కింద శిక్షణ పొందిన విద్యార్థినులకు శుక్రవారం ధ్రువపత్రాలను అందజేశారు. ఇంజినీరింగ్ విభాగంలో 50 మంది కళాశాల విద్యార్థినులకు శిక్షణ ఇచ్చారు. డిజిటల్ యుగంలో ఏఐపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో ఈపీఎల్ కంపెనీ నిపుణుడు సుభాష్ చంద్రబోష్, ప్రిన్సిపల్ పి.నారాయణరెడ్డి, కోఆర్డినేటర్ నవనీశ్వర్‌రెడ్డి, అధ్యాపకుడు పి.రామేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు ప్రశంసలు



రూరల్ సీఐ శివశంకర్‌తో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

మైదుకూరు : చాపాడు మండలం అల్లాడుపల్లె శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం జరిగిన మహాశివరాత్రి వేడుకల్లో మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల సేవలకు సర్వత్రా ప్రశంసలు లభించాయి. పోలీసు శాఖ పిలుపు మేరకు ఆలయంలో, పరిసర ప్రాంతాల్లో డిగ్రీ కాలేజీ వలంటీర్లు విశేష సేవలు అందించారు. భక్తులకు క్రమబద్ధమైన దర్శనం కల్పించేందుకు వారు సమన్వయంతో పనిచేశారు. మహిళా వలంటీర్లు ఆలయంలో భక్తులను క్యూలైన్లలో క్రమబద్ధీకరించడం, వృద్ధులు, మహిళలకు సహాయం చేయడం, భక్తులకు మజ్జిగ పంపిణీ చేయడం వంటి సేవల్లో చురుగా పాల్గొన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసు శాఖకు సహకరించడం, అన్నదాన కార్యక్రమంలో వృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బందులు కలగకుండా తోడ్పాటునిచ్చి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి ప్రోత్సాహంతో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పీవీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వలంటీర్లు అందించిన సేవలను మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ప్రశంసిస్తూ వలంటీర్లను అభినందించారు.

16/02/2026 | Proddatur | Page : 9
Source : https://epaper.sakshi.com/

**అల్లాడుపల్లెలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు :** మహాశివరాత్రి సందర్భంగా మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పిఒ డాక్టర్ పివి కృష్ణారెడ్డి అల్లాడుపల్లి వీరభద్రస్వామి దేవాలయంలో పోలీస్ శాఖ వారి విన్నపంతో విధులను నిర్వహించారు. ఆలయంలోని క్యూలైన్లను పర్యవేక్షించడం, తోపులాటలు లేకుండా నియంత్రించడం, వృద్ధులకు, వికలాంగులకు సహాయం చేయడం వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డిఎస్‌పి రాజేంద్రప్రసాద్ సూచనలు మేరకు విధులు నిర్వహించడం చాలా ఆనందదాయకమని ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, పిఒ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. **చాపాడు (మైదుకూరు) :** మైదుకూరు లక్ష్మీ మాధవరాయస్వామి

Date: 2026-02-16, Edition:YSR Kadapa, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

18 Feb 2026 - Page 2

## జాతీయ నులిపురుగుల నిర్మూలన మాత్రల పంపిణీ,

మైదుకూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నందు విద్యార్థులు, అధ్యాపకులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఆల్బెండజోల్ 400 ఎంజి చప్పరించే మాత్రలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 10న జరగవలసిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని ఫిబ్రవరి 17న నిర్వహించామని తెలిపారు. అలాగే ప్రతి ఆరు నెలలకు ఒక సారి, ముఖ్యంగా ఫిబ్రవరి 10 మరియు ఆగస్టు 10 తేదీల్లో ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలు తీసుకోవడం ద్వారా జీర్ణాశయంలో ఉండే వివిధ రకాల నులిపురుగులను నిర్మూలించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకురాలు అనురాధ లక్ష్మి, ఆశా వర్కర్ కొండమ్మ, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# Editorial Board


## Editor in Chief



Dr P Narayana Reddy
Principal

## Member



Sri M Radha Ram

## Member



Sri K Subhan Saheb

## Member



Dr P V Krishna Redy